# IMMANUEL BIBLE COLLEGE
## CHRISTIANPET NIDUBROLU

# క్రీస్తు యొక్క క్రియాశీలక మరియు నిష్క్రియాత్మక విధేయత - ఒక క్లుప్త అధ్యయనం

## A Study Outline on – Christ's Active and Passive Obedience

By Rev. David Koenig

### పరిచయం

ఒక తండ్రి వంటచెరకు కోసం చాలా పెద్ద కుప్పగా ఉన్న దుంగలను చీలికలుగా నరకమని తన చిన్న కుమారునితో చెప్పి ఆపని రాత్రిలోగా చేయకపోతే అతను శిక్షించబడుతాడని చెప్పాడు. ఆ దుంగల కుప్ప చాల పెద్దదిగా ఉన్నది గనుక వాటిని రాత్రిలోగా నరకడం ఎప్పటికి అవదు గనుక ఆ పని ఆ చిన్న కుమారుని శక్తికి మించినదిగా ఉంది. ఆ వెంటనే ఆ చిన్నకుమారుని యొక్క పెద్ద సోదరుడు వచ్చి నీ తరఫున నేను ఆ పని పూర్తి చేస్తానని చెప్పాడు. ఇది క్రీస్తు యొక్క క్రియాశీల విధేయతను సూచించు ఒక చిత్రం. మనము ఎప్పటికి చేయలేని పనిని ఆయన పూర్తి చేశాడు. మరియు మన పెద్దన్నయ్య మన వైఫల్యానికి తగిన శిక్ష వహించాడు.

అభిషిక్తుడు మన తరఫున పరిపూర్ణ జీవితం జీవించాడు (క్రియా శీలక విధేయత) మరియు మన తరఫున త్యాగపూరితమైన మరణం వహించాడు (నిష్క్రియ విధేయత). క్రీస్తు దేవుని చిత్తాన్ని మరియు పవిత్ర ధర్మశాస్త్రము యొక్క నిబంధనలన్నిటిని నెరవేర్చాడు మరియు మన అవిధేయత నిమిత్తం తాను వ్యక్తిగతంగా క్రయధనం చెల్లించాడు. ఇది ఒక నాణెంకు రెండు వైపులు అను సందర్భంగా ఉన్నది. ఈ రెండు క్రీస్తునందు ఏకీకృతం చేయబడ్డాయి. ఎవరూ ఒక నాణెమును రెండుగా విడదీయలేరు. ఒక వేళ విడదీసినట్లైన దానికి ఎటువంటి విలువ ఉండదు. కనుక క్రియా శీలక విధేయత మరియు నిష్క్రియ విధేయతలు రెండును క్రీస్తు నందు ఖచ్చితమగా ఉండాలి లేకపోతే మనకు విలువ లేదు. యోహాను 19:26-27 లో స్పష్టంగా నాణెంకు రెండు వైపులా ఉన్నటువంటి ఈ ఉదాహరణను మనం చూడగలం. మన యేసు తన తల్లిని యోహానుకు అప్పగించి నాల్గవ ఆజ్ఞను నెరవేర్చాడు మరియు ఈ కార్యాన్ని మన పాప ప్రాయశ్చిత్తం కొరకు శిలువ పైమరణిస్తున్న సమయంలో చేశాడు.

### I - పరిపూర్ణ జీవితం కొరకు క్రీస్తు దేవుని నిబంధనలను అన్నింటిని సంపూర్ణంగా నెరవేర్చాడు.

(క్రియా శీలక విధేయత Active Obedience)

పాత నిబంధన (లేవి 19:2) మరియు క్రొత్త నిబంధన రెండింటిలోను కూడా “మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు” (మత్తయి 5:48) అను దానిని మనం వింటాం. బాల్యమునుండి కూడా మన హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డవి కనుక మన కొరకు మన పెద్దన్నయ్య ఖచ్చితంగా ముందుకు రావలసిన పరిస్థితి వచ్చింది.

A. మొదటగా మనం పది ఆజ్ఞలను పరిశీలిద్దాం. చిన్న ప్రశ్నోత్తరిలో వారు ఉపయోగించిన పదాలను మరియు

వివరణను మనం చూస్తే, క్రీస్తు ఎలాగు బోధించాడో మరియు ఎలాగు జీవించాడో మనం చూడగలం.

- మొదటిగా.... మత్తయి 4:1-11 లో మన యొక్క ప్రభువు అపవాది మూడు గొప్ప శోధనలను అధిగమించుట మనం చూడగలం. నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను.
- రెండవదిగా.... గేత్సేమనేలో మత్తయి 26:36- 39 లో , తండ్రి నామమును సరైన రీతిగా యేసు ఉపయోగించుట మనం చూడగలం.
- మూడవదిగా.... యేసు సమాజమందిరములోనికి వెళ్లి క్రమం తప్పకుండా వాక్యము ఉపయోగించుట మనం చూడగలం. మార్కు 6:2, లూకా 4:16
- నాల్గవదిగా... 12 ఏళ్ల యేసు తల్లిదండ్రులకు విధేయుడై వారి మాట పాటించడం ఎవరు మర్చిపోగలరు. లూకా 2:51
- ఐదవదిగా... అందరితో స్నేహంగా ఉండి ప్రతి ఒక్కరి శారీరక అవసరాలకు ఆయన సహాయపడ్డాడు. లూకా 4:40
- ఆరవదిగా.... ఆయన వివాహాన్ని ఆమోదించి విడాకులను వ్యతిరేకించాడు. మత్తయి 19:3-6
- ఏడవదిగా..... మెరుగుపరచబడడానికి మరియు రక్షించడానికి ఆయన సహాయపడ్డాడు. మత్తయి 5:42
- ఎనిమిదవదిగా.... ఆయన తన శిష్యులకు అనుకూలంగా ఉండి వారిని కాపాడాడు. మత్తయి 12:1-7
- తొమ్మిది మరియు పదవదిగా...... ఆయనకు తలవాల్చుకొనుటకైనను స్థలము లేదు. లూకా 9:58 తాను తీసుకోవడానికి వెదకకుండా తాను అందరికి ఇవ్వడానికే వెదికాడు. అ.కా. 20:35

B. ఆయన ఈ భూమిపై అధికారుల అందరి మాట కూడా విన్నాడు.

- మతపరమైన అధికారులు – జీవముగల దేవుని తోడని నీకు ఆనబెట్టిన మత పరమైన అధికారుల మాటకు తలొగ్గి వారికి సమాధానం యేసు ఇచ్చాడు. మత్తయి 26:63-64
- ప్రభుత్వ అధికారులు – వారికి కూడా విధేయత చూపమని ఆజ్ఞాపించుచూ ప్రభుత్వ పన్ను చెల్లించడానికి ఒకచేప యొక్క నోటిలోని నాణెం అందించడం ద్వారా విధేయత చూపించాడు .మత్తయి 17:27, 22:20-21

నిజంగా ధర్మశాస్త్రము ఆయన మూలంగా మన కొరకు సఫలీకృతం చేయబడింది. రోమా 10:4

**II క్రీస్తు మన కొరకు బాధ పడ్డాడు. మనం అనుభవించవలసిన అపరాధములను తాను భరించాడు.**

(నిష్క్రియాత్మక విధేయత - Passive Obedience)

A. మనకొరకు ఆయన అనుభవించిన మానసిక బాధను గురించి ఆలోచించండి. పవిత్ర వారం నకు ముందు కూడా ఈ బాధను ఆయన తన హృదయంలో అనుభవించాడు. అయితే పరిశుద్ధ వారంలో దీనిని మనం గ్రాఫిక్ వివరాల ప్రకారం చూడగలం.

- అపోస్తలుల ద్వారా విడవబడడం మత్తయి 26:56
- జన సమూహంచేత ఖండించబడి పరిత్యాగం చేయబడడం. మార్కు 15:6-15, “సిలువ వేయండి”.

- దొంగలచేత, పాలకుల, సైనికుల చేత, బాటసారుల చేత సామూహిక అవహేళన చేయబడడం. మత్తయి 27:44, లూకా 23:35-38, మార్కు 15:29-30.
- ఆయన ప్రజల పాపాల కొరకు తప్పక చనిపోవలసి యున్నది గనుక తండ్రి ఆయనను రక్షించలేదు. మత్తయి 27:46 తనను తాను రక్షించుకొనుటకొరకు పండ్రెండు సేనా వ్యూహముల దేవదూతలను క్రిందకు దింప గలడు, కాని అలా చేయలేదు. మత్తయి 26:54( అప్పటి కాల రోమా సైన్య లెక్కల ప్రకారం ఒక వ్యూహం అనగా దాదాపు 6000 మంది ఉండవచ్చు.)

B. ఆయన భౌతిక బాధ

- పిలాతు ముందు – మత్తయి 27:26-31
- హేరోదు ముందు – లూకా 23:11
- యూదుల పాలకుల ముందు – మత్తాయి 27:23, మరియు కైఫా – మత్తయి 26:67, మార్కు 14:64-65
- ఆయన శిలువ మీద పడిన బాధ అత్యంత గొప్పది - అతని చేతులు మరియు కాళ్ళు పొడవబడ్డాయి. ఆయన ఆరు గంటలు శిలువ మీద ఈ బాధను భరించాడు. ఆయన పడుచున్న బాధను సూచించు ఆ ద్రవమును మొదట ఆయన త్రాగలేకపోయినా సిలువలో ఆ బాధను ఆయన పూర్తిగా అనుభవించాడు. మత్తయి 27:34 అందుకే ముగింపులో ఆయన "నేను దప్పిగొనుచున్నాను" అని పలికాడు. యోహాను 19:28
- మరియు తరవాత ఆయన ఇష్టపూర్వకంగా మరణించాడు. మత్తయి 27:50

C. అన్నినెరవేర్చబడ్డాయి. - ఆయన ప్రతి విషయంలోనూ శోధించబడ్డాడు కానీ పాపంచెయ్యలేదు. హెబ్రీ 4:15 ఆయన మన శాపాన్ని భరించి శిక్షకు గురయ్యాడు. గలతీ 3:13, లూకా 23:33 పాపము చేయు ప్రతి ఆత్మ మరణించవలసి యున్నదని యెహెజ్కేలు హెచ్చరిస్తున్నాడు. ధర్మశాస్త్ర మంతయు గైకొనియు, ఒక ఆజ్ఞవిషయములో తప్పి పోయినయెడల, ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధి యగునని యాకోబు చెప్పుచున్నాడు. యాకోబు 2:10

- ప్రేమయే ధర్మ శాస్త్రమును నెరవేర్చుట. మొదటి మరియు రెండు పట్టికల యొక్క సారాంశాన్ని జ్ఞాపకం చేసుకొండి. శిలువ పై ఆయన పలికిన మాటలలో మొదటిగాను మరియు చివరిగాను తన తండ్రిని పిలచుట ద్వారా తన తండ్రి యెడల ఆయనకున్న ప్రేమ బహిర్గతమగుచున్నది. ఆపై ఆయన శిలువపై పలికిన మిగతా మాటలలో సైనికులు యెడల, తన తల్లియైన మరియ యెడల మరియు ఆ రెండవ దొంగ యెడల ఆయనకున్న అద్భుతమైన ప్రేమను చూపించుచున్నాయి. పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా తండ్రి చేసెను.
- ఆయన అందరికొరకు ఒకేసారి శ్రమపడి మరణించాడు. I పేతురు 3:18

